# జీవనసఖి

గోపీ, సీత—వివాహం చాలా విచిత్రంగా జరిగిపోయింది. ముహూర్తాలు నిశ్చయించలేదు, పెద్దలు జోక్యం కలుగచేసుకోలేదు. వాళ్లిద్దరు ఒకరి నొకరు అర్థంచేసుకున్నారు. ఆపైని వివాహం చేసుకోవాలని తీర్మానించుకున్నారు. గోపీ ఈ విషయం తన స్నేహితులతో, సీత తన స్నేహితురాండ్రతోనూ చెప్పుకున్నారు. ఆఖరకు మిత్రుల సహాయంతోనే పెళ్లి జరిగిపోయింది. పెళ్లి జరిగిన కొద్దిరోజులకే పరీక్షలు కూడా పరిసమాప్తమయ్యాయి.

పరీక్షలు కావటంతోటే ఉభయులు ఒక ఇల్లుతీసుకొని వుండసాగారు. అప్పటిదాకా ఎలాగో ఇంటిదగ్గరవాళ్లు సాయపడ్డారు; కాని ఆపైన ఆర్థికంగా సాయపడే స్తోమత ఉభయ కుటుంబాల్లో ఏ ఒక్కరికీ లేకపోవటంవల్ల—గోపీ, సీత తమ బతుకు తాము బ్రతకటానికే నిర్ణయించుకున్నారు. అప్పటిదాకా విద్యార్థి జీవితాన్ని గడుపుతుంటూ చీకూ చింతా లేకుండా...ఊహాలలో నెల్లో విహరించే ఆ యువదంపతులకు వాస్తవిక జీవితం కొరకరాని కొయ్యగానే కన్పించింది, కొద్దికాలానికి! భార్యాభర్తలిద్దరూ బి. ఏ. ప్యాసయ్యారు. చదువు పూర్తవగానే ఉద్యోగాలు అవలీలగా లభించగలవని వాళ్లు వేసుకొన్న అంచనాలు కాళ్లు తిరిగిపోయేట్టు నెల్లాళ్లు తిరిగాక కాని...... అర్థం లేనివని తెలియలేదు. గోపీ ఈ విషయంలో ఎక్కువగా బాధపడుతున్నాడు. పరిపరి విధాలుగా ఆలోచిస్తున్నాడు — 'ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను సుఖపెట్టలేకపోతే లోకం ఏమనుకుంటుంది?' అని!

ఒకరోజు రాత్రి గోపీ మెదడుచుట్టూ ఎన్నెన్నో ఆలోచనలు గుమిగూడటంవల్ల నిద్రపట్టలేదు. పక్కమీద అటూ ఇటూ దొర్లుతున్నాడు. సీతకూడా మేల్కొనే వున్నది.

'నిద్రపోలేదా?' అంది సీత.

'నువ్వూ మేల్కొనే వున్నావా?' అన్నాడు అతను.

'ఏమిటాలోచిస్తున్నారు?'

'నిన్ను గురించే ఆలోచిస్తున్నాను!'

'అలాగా! నేను మన ఉభయుల్ని గురించి ఆలోచిస్తున్నా!'

'నువ్వు అనవసరంగా బాధపడుతున్నట్టున్నావు! ఎప్పుడూ మనం నిరుద్యోగులుగానే వుంటామేంటి? ఏదో ఒకటి దొరక్కపోదు. అవునుగాని - నా మొదటి జీతం ఎలా ఖర్చుపెట్టతలచానో నీకు తెలుసా?'

'ఆలూ లేదు, చూలూ లేదు, బాగానే వుంది - అయినా చెప్పండి'.

'నీకో మంచి చీర కొంటాను!'

**డి. మంజులత**

'నాకు ఏ చీరంటే ఇష్టమో మీకు తెలుసా ఏమిటి?'

'ఏ చీర కొన్నా నీకు బాగానే వుంటుంది'

'ఆ తరువాత?'

'రెండో నెల జీతంతో నీకో రిస్ట్ వాచ్ కొనదలచాను'

'ఎందుకు నాకివన్నీ? మీరు గడియారం కొనుక్కోండి!'

'దానికేం తొందరలేద్దూ! నీ విషయం ముఖ్యం నాకు'

ఇలా ఏవేవో ఊహాల్లో విహరిస్తూనే ఆ ఉభయులూ స్వప్నాల్లో తేలిపోయారు.

ఆ రెండో రోజు ఉదయం గోపీ సీతకంటే ముందు లేచాడు. ఇంతలోకే పాలవాడు కూడా రావటంతో - పాలు తీసుకొని - వంటఇంట్లో కెళ్లాడు. కాఫీ తయారుచేసి సీతకు సర్‌ప్రైజ్ ఇవ్వాలనుకున్నాడు. కుంపటి ఎలాగో కష్టపడి వెలిగించాడు. పొయ్యిమీద డికాక్షనకు నీళ్లుంచి - కప్పూ సాసర్లూ అన్నీ సిద్ధంచేస్తూ పంచదార డబ్బా మూతతీసి చూచాడు. దాంట్లో రవ్వంతకూడా లేదు. నిన్న సాయంత్రం నలుగురు మిత్రుల్ని తీసుకురాగా సీత కాఫీ తయారుచేసి ఇచ్చింది. దాంట్లో పంచదార కాస్తా ఖాళీ అయివుంటుందని - గోపీ అనుకుంటూ వుండగానే - వెనకనుంచి - సీత వచ్చి - పరిస్థితిని ఇట్టే పసిగట్టేసింది.

గోపీ తాను సీతకు సర్‌ప్రైజ్ ఇవ్వాల్సింది; వంటింట్లో కాదని, ఏదో ఒక ఉద్యోగం సంపాయించి అనిట్లే ఆశ్చర్యచకితను చేయాలని నిర్ణయించుకొని - కప్పూ సాసర్లూ, పొయ్యిమీద డికాక్షనూ అలాగే వుంచి - వెనక్కి తిరిగేప్పటికి సీత నవ్వుతూ గుమ్మంలో కన్పించింది.

'నిన్న కొంచెం పంచదారతీసి వేరే వుంచాను - ఈ పూటకని! అయినా మీరు చేతులు కాల్చుకోవలసిన అవసరమేమొచ్చింది, చెప్పండి'' అని సీత - కాఫీ తయారుచేసి ఇచ్చింది.

కాఫీ తాగి గోపీ వెంటనే బజారుకెళ్ళి 'హిందూ' పేపరు కొన్నాడు. 'వాంటెడ్ కాలమ్స్' గబగబా చూచాడు. తక్కిన పేజీలవేపు గోపీ దృష్టి సారించనైనా లేదు. బాండుంగ్ సమావేశాలు, ఆంధ్ర

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయ రోగనివారిణి
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ మద్రాసు-17

అసెంబ్లీ గొడవలకు సంబంధించిన వార్తలూ— ఇన్నీ అతనికి అర్థంలేనివిగా కన్పించినాయి.


పది, పన్నెండు అప్లికేషన్లు—వివిధ ఉద్యోగాలకు పంపించి చూశాడు. కాని ఎక్కడినుంచీ కూడా అతనికి సమాధానమే రాలేదు. ఇంకా ఏదో ఆశ అతన్ని బాధిస్తోంది.

ఒకరోజు ఉదయమే లేచి—గోపీ కాలినడకన నగరంలో తను అప్లికేషన్లు పంపించిన ఆఫీసుల్ని చుట్టిచుట్టి రావటానికి బయలుదేరాడు. 'బి. ఏ. ప్యాసయాను కనుక-వంద రూపాయల ఉద్యోగమైనా దొరకదా?' అని ఆశించిన గోపీ - ఏదో ఒక ఉద్యోగం చిన్నదైనా సరే—దొరికితే చాలునని- పేవ్‌మెంట్ ప్రక్కనేవున్న షాపుల్లోకి తొంగిచూస్తూ నడుస్తున్నాడు. ఒకచోట సైకిల్ షాపులో పెద్దాళ్లూ కుర్రాళ్ళూ కూడా ఒళ్లు వంచి ఎంతో శ్రమపడుతున్నారు. ఒక ఫర్నీచర్ షాపులో - ఎంతోమంది వరసగా పని చేయటం చూచాడు.—ఒకడు చిత్రిక పడుతుంటే, మరొకడు - పాలిష్ చేస్తున్నాడు. అంతా చెమటోడ్చి పనిచేస్తున్నారు. షాపులవేపు చూట్టం మానేసి - గోపీ తళతళ మెరిసే తారురోడ్డువేపు చూస్తూ నడవసాగాడు. ఎంతో అందంగా వుంది రోడ్డు! రకరకాల కార్లు పరుగెత్తుకుపోతున్నాయి. స్ప్రింగ్ సీట్లమీద కూర్చున్న వ్యక్తులు మెత్తగా ఎగిరెగిరిపడుతూ బయటకి చూస్తూపోతున్నారు. గోపీ - ఆ అందమైన కార్లవెనక, ఏవేవో సామాన్లు వేసుకొని నెమ్మదిగా, అతికష్టంమీద - కొంతమంది కూలీలు బళ్లు నెట్టుకుంటూ వెళ్లటం చూచాడు.

తారురోడ్డుకుమల్లేనే, వాళ్ల నల్లటి శరీరాలు ఎండకు తళతళ మెరుస్తున్నాయి. కండరాలు నీడలు తేలుతున్నాయి. వాళ్లను చూచి గోపీ - తనకూ వాళ్లకూ సామ్యం ఎక్కడైనా వుందేమోనని ఆలోచించి చూచాడు. "కేవలం జీవించటంలో మాత్రమే సామ్యం వుంది. కాని దాన్ని సాధించటంలో మాత్రం వ్యత్యాసం వుంది. వాళ్లు శారీరకంగా శ్రమపడి జీవించగలరు. తను కుర్చీలో కూచొని మానసికంగా మాత్రమే శ్రమపడి నాలుగురాళ్లు సంపాయించుకోగలడు. ఈరోజున ఒళ్లు వంచి పనిచేస్తానన్నా తనను తీసుకునేందుకు ఎవరూ సిద్ధపడరు. తనిలా మధ్యస్థంగా వుండిపోవలసిందే!" అని పరిపరివిధాలుగా ఆలోచించుకున్నాడు గోపీ.

ఉదయం ఇంటిదగ్గర కాఫీతాగి బయలుదేరిన గోపీ ... సాయంత్రం ఐదుగంటలకు ఇంటికి వెళ్ళడం ఇష్టంలేక తిరగటం మానేసి ఒకపార్కులో చతికిలబడి - తన కాళ్ళ తిప్పటను పర్యాలోకనం చేశాడు. తను దరఖాస్తులు పెట్టుకున్న ఉద్యోగాలన్నీ నిండిపోయాయి.

మొదటి ఉద్యోగం ఆ ఆఫీసుయజమాని భార్య అన్నకొడుకు బావమరిదికి లభించింది; రెండోది: మేనేజరు పినతండ్రి అల్లుడుకి; మూడోది: ఒక మంత్రిగారు సిఫారసుచేసిన వ్యక్తికి లభించింది; నాలు


అందరు కెమిస్టుల వద్దను లభించును

ఏస్ఫెహా లిమిటెడ్, షాన్ లీక్‌టెన్‌స్టైయిన్, స్విస్ కస్టమ్ అండ్ ఎకనామిక్ టెరిటరీ వారితో చేసుకున్న ఒడంబడిక ప్రకారము, యిండియాలో **ఇన్‌ఫా లిమిటెడ్**, పోస్టు ఆఫీసు బాక్సు నెం. 1041. బొంబాయి.1, వారిచే తయారయినది.

గోది: షెడ్యూల్డ్ తరగతికి సంబంధించిన ఒక వ్యక్తికి లభించింది; ఐదోది: ఒక డబల్ గ్రేడ్యుయేట్‌కు లభించింది; ఆరో దానికి: ఒక మంచి స్పోర్ట్స్‌మన్ కావాలట; ఏడోది: ఇంకా అలాగే వుంది, ఎవరిని నియమించలేదు. ఎనిమిదో ఉద్యోగం: అక్కడికి తను వెళ్ళడానికి కొద్దినిమిషాల పూర్వమే ఒక మహిళా గ్రేడ్యుయేట్‌కు కేటాయించడం జరిగిపోయింది.

గోపీకి మినిస్టరుఘాయాలో బంధువులెవరూ లేరు. పెద్ద స్పోర్ట్స్‌మన్ కూడా కాదు. షెడ్యూల్డ్ తరగతికి సంబంధించినవాడై వున్నా ఉద్యోగం దొరికేది. చివరకు తను ఒక గ్రేడ్యుయేట్ అయినా అయివుంటే ఎంత బావుండేది? గోపికి తనమీద తనకే కోపం వచ్చింది. - ఆఖరకు ఎలాగో సమాధానపరుచుకున్నాడు - "ఇన్ని రోజులు శ్రమపడ్డాను - మరికొన్ని రోజులు ఓర్చుకుంటాను" - కాని గోపి మనస్సు కుదుట పడలేదు. కారణం: తన ఉద్యోగానికి ఒక స్త్రీ పోటీవచ్చి - తను చూస్తూవుండగానే దాన్ని కాస్తా తన్నుకపోయింది. వాస్తవంగా అయితే గోపీకి స్త్రీల చదువుల్ని గురించీ, వాళ్ళ ఉద్యోగాల్ని గురించీ ఎలాంటి దురభిప్రాయాలు లేవు. కాని ఈ ఉద్యోగం కాస్తా ఒక స్త్రీకి లభ్యం కావటంచేత - కొంచెం బాధపడి ఆ ఉద్యోగం సంపాయించుకున్నావిడ్ని బాగా తిట్టుకున్నాడు మనస్సులో.

చివరకు ఖిన్నవదనంతో ఇంటికి తిరిగొచ్చాడు. వచ్చినవాడు వచ్చినట్టే - సీతతో మాటా - పలుకూ లేకుండానే - చాపమీద వేసివున్న పరుపుమీద మేను వాల్చి గోడవేపుకు మొహం తిప్పుకొన్నాడు.

'ఏమైంది?' అన్నది సీత దగ్గిరగా వచ్చి కూచుంటూ! 'ఏమీ కాలేదు!' అని క్లుప్తంగా సమాధానం చెప్పాడు గోపీ.

కొంచెంసేపు గడిచింది.

'ఉద్యోగం లేకుండా కాలం గడపటం ఎలాగు సీతా ... నేను భరించలేకుండా వున్నాను. నా అసమర్థతకు నేను చాలా విచారిస్తున్నాను.'

'నాకలాంటి విచారమేమీ లేదు.'

'ఉద్యోగం సద్యోగం లేని భర్తల్ని భార్యలు ప్రేమతో చూడగలరా సీతా?'

'ఇతరుల విషయం నాకు తెలీదుకాని, నాకుమాత్రం ఆబాధేమీ లేదు.

'నేనంటే నీకంత ప్రేమ వుండకూడదు సీతా!'

'సరే పోనీయండి! మీరు అప్లై చేసిన వాటిల్లో ఏదో ఒక ఉద్యోగం తప్పకుండా దొరకవచ్చునని చెప్పారుగదా. దానివిషయమేమయింది?'

'అదా? ఒక స్త్రీ తన్నుకుపోయింది. ఒక్క దెబ్బన నన్ను వెనక్కు నెట్టేసింది. ఇక ఆడవాళ్లతో కూడా పోటీలు పడాల్సిందే!'

'అవునుగాని—అలా వెనక్కు నెట్టేసి ఆ ఉద్యోగం తన్నుకపోయిన స్త్రీని నేనే అయితేనో?'

'ఏమిటీ నువ్వనేది?'

'ఏముందీ? దానికి నేనూ అప్లై చేశాను, అది నాకొచ్చింది.'

'అయితే - ఆఖరకు నువ్వే జయించావు! నే నోడిపోయాను.'

'దీంట్లో జయాపజయా లేమీ లేవు. ఎవరికో ఒకరికి ఉద్యోగం దొరికింది. అదే చాలు.'

'అంటే నువ్వు సంపాయిస్తుంటే నేను తింటూ ఎలా కూచోవటం?'

'బాబుగారూ! ఇంతకాలంనుంచి మొగవాళ్లు సంపాయించుకొస్తూంటే ఆడవాళ్లు వాళ్లమీదనే ఆధారపడి ఇళ్లల్లో కూచోలేదా? ఏంటి? రోజులు మారాయనుకోండి.'

ఆతరువాత ఉభయులూ కొంచెంసేపు మౌనం వహించారు.

'ఉద్యోగంలో ఎప్పుడు ప్రవేశిస్తావు?'

'రేపటినుంచే'

'అంటే నేను రేపటినుంచి వంట...'

'వంటా - గింటా మీరేమీ చేయనవసరం లేదు - అవన్నీ నే చూసుకోగలను'

'నాకు అన్నం వండటంమటుకు బాగా తెలుసు. ఆపనయితే నేనే చేస్తాను!'

'నమస్తే సాబ్! మీరేమీ చేయనవసరం లేదు. అన్నీ నే చేయగలను!'

'అంటే ఉద్యోగం కూడానా?'


'అవును! చిన్న చిన్న ఉద్యోగాలకు పాటుపడటం ఏమంత మంచిపని? కనుక ప్రవేటుగా మరికొన్ని పరీక్షలకు చదివి పెద్ద ఉద్యోగంకోసం ప్రయత్నించండి!'

ఈమాటలు విని గోపీ ఒక్కసారిగా స్తబ్ధుడై సీతమొహం చూడసాగాడు. ఏం మాట్లాడాలో అతనికే తెలియలేదు.

'ఏంటి, నావేపలా చూస్తారు? రండి భోజనానికి లేవండి' అన్నది సీత!

గోపీ ఆనందానికి మేరలేకపోయింది. నవ్వుతూ సీతవెంట వంటఇంట్లోకి నడిచాడు. ★


పంచతంత్రం
బొమ్మల కథల పుస్తకం
మొదటి భాగం
(మిత్రభేదం, మిత్రలాభం)
కర్త: కీ॥ శే॥
విశ్వాత్ముల నరసింహమూర్తి
వెల: రూ. 1-8-0
ఆంధ్రగ్రంథమాల,
మద్రాసు - 1



ఆంధ్రరాష్ట్రమునకు ఏజంట్లు:
'సీతారాం జనరల్ స్టోర్స్ ఏజెన్సీస్, విజయవాడ.